క్లుప్తంగా

పార్కు అభివృద్ధి పనుల పరిశీలన



పటమట(విజయవాడతూర్పు): నగరంలోని డాక్టర్ కేఎల్‌రావు పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. నగర పర్యటనలో భాగంగా గురువారం ఆమె అధికారులతో కలసి 46వ డివిజన్ పరిధిలోని పార్కును సందర్శించారు. స్థానిక అభివృద్ధి పనులపై ఆరా తీశారు. పార్కులో స్థానికులకు బ్యాడ్మింటన్ కోర్టు, స్కేటింగ్ రింక్, పిల్లల ఆట పరికరాల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని, నిరంతరం పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏఎస్ఎస్ ప్రసాద్, పార్కు కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

గంగానమ్మకు ప్రత్యేక పూజలు



మధురానగర్(విజయవాడసెంట్రల్): రామలింగేశ్వరపేట గంగానమ్మ దేవాలయ 8వ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు బుర్రా వెంకట సాయిమోహన్‌శర్మ అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం చండీహోమం చేశారు. సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవం జరిగింది. గ్రామోత్సవాన్ని కార్పొరేటర్ చన్నగిరి రామ్మోహన్‌రావు ప్రారంభించారు. శుక్రవారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వర్మ వ్యాఖ్యలు అభ్యంతరకరం

● నవ్యాంధ్ర రచయితల సంఘం

విజయవాడ కల్చరల్: సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన ముఖాముఖీలో స్త్రీజాతిని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడాన్ని నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి వైష్ణవీ శ్రీ, కృష్ణా జిల్లా కన్వీనర్ జోస్యభట్ల స్వాతి గురువారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. స్త్రీ వ్యక్తిత్వంపై సభ్యసమాజం కించపడేలా వ్యాఖ్యలు చేశారని, విద్యార్థినీ విద్యార్థులు చదువుకోకుండా ఇష్టమైనట్లు జీవించాలని చెప్పాడని, అక్కడే ఉన్న యూనివర్సిటీ వీసీ.. రాంగోపాల్ వర్మను తాత్వికుడని ప్రశంసించడంపై విద్యార్థులకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. సంబంధిత వ్యవహారంపై ప్రభుత్వం విచారణ చేసి వీసీని తొలగించాలని డిమాండ్ చేశారు.

తోటివారికి సాయపడాలి



మధురానగర్(విజయవాడసెంట్రల్): అన్నిదానాల్లో అన్నదానం మిన్న అని, ప్రతి ఒక్కరూ తోటివారికి సాయపడాలని డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు వసంతకుమార్ అన్నారు. దుర్గాపురానికి చెందిన బ్రహ్మదేశం గోపీనాథ్ వర్ధంతి పురస్కరించుకుని బి.మధు, అనిల్ భాను ప్రకాష్ ఆధ్వర్యాన గురువారం నిరుపేదలకు అన్నదానం జరిగింది. అనంతరం మాతృదేవోభవ వృద్ధాశ్రమానికి భోజనాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు రాము, కె.వరప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.

శ్రీదత్తసాయి మందిరంలో ప్రత్యేక పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మధురానగర్ పసుపుతోట శ్రీదత్తసాయి మందిరంలో గురువారం బాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మందిర వ్యవస్థాపకుడు తంగెళ్లమూడి వీర మోహనరావు బాబాకు పంచామృతాభిషేకం అర్చనలు చేశారు. శ్రీ సాయినక్షత్రమాలిక మండలి ఆధ్వర్యాన పారాయణం జరిగింది. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు.

బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతులకు మూడు నెలల బ్యూటీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎ.పూర్ణిమ గురువారం ప్రకటనలో తెలిపారు. 15 నుంచి 45 సంవత్సరాల లోపు ఉన్న మహిళలు శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 25 తేదీలోగా మొగల్రాజపురం రావిచెట్టు సెంటర్‌లోని తమ సంస్థ కార్యాలయంలో నేరుగా గానీ 0866-2470420 నెంబరులో కానీ సంప్రదించాలని సూచించారు.

అమరజీవి జీవితం ఆదర్శనీయం







పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, అమరజీవికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా, కార్పొరేటర్ షాహీనా సుల్తానా తదితరులు, పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌతంరెడ్డి

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శనీయమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. సత్యనారాయణపురం ఆంధ్రరత్న పార్కు సమీపంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద గురువారం అమరజీవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విష్ణు.. అమరజీవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు దేశంలో బాటలు వేసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులన్నారు. నాడు వైఎస్సార్.. నెల్లూరు జిల్లాకు అమరజీవి పొట్టి శ్రీరాములు జిల్లాగా నామకరణం చేశారని గుర్తు చేశారు. వైఎస్సార్ తనయుడు జగన్ మోహన్‌రెడ్డి అమరజీవి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించారన్నారు. కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు కొల్లూరు రామకృష్ణ, ముచ్చర్ల శ్రీనివాస్, సభ్యులు మైలవరపు రామకృష్ణ, దేవకి శివ, బొగ్గరపు సత్యనారాయణ, దోనేపూడి శ్రీనివాస్, శనగవరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న తోట శ్రీనివాస్

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్ర రాష్ట్ర సాధనకు అశువులు బాసిన పొట్టి శ్రీరాములు తెలుగువారి ఆత్మగౌరవమని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా అన్నారు. పొట్టిశ్రీరాములు 122వ జయంతి వేడుకలు సింగ్‌నగర్ డాబాకొట్లు సెంటర్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం జరిగాయి. తొలుత ఎమ్మెల్సీ.. కార్పొరేటర్ ఎండీ షాహీనా సుల్తానా, వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నేతలు ఎండీ హాఫీజుల్లా, షేక్ అమిత్, కొండా జయలక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.

● పాయకాపురం: ఆర్యవైశ్య సేవా సంఘం నాయకులు పేరం కృష్ణమూర్తి ఆధ్వర్యాన సింగ్‌నగర్ పైపులరోడ్డులో జయంతి జరిగింది. తొలుత కార్పొరేటర్ అలంపూరు విజయలక్ష్మితో కలిసి డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ.. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేతలు అవుతు శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి వెంకట్రావ్, యరగొర్ల శ్రీరాములు, యక్కల మల్లి, ఆర్యవైశ్య సేవా సంఘం 60,61,62,63,64 డివిజన్ల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎంజీ రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పర మల్లి జమలాపూర్ణమ్మ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కె.రమాదేవి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● గవర్నర్‌పేటలోని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాసరావు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నేతలు బలం కిషోర్, దాసం దుర్గారావు, అన్నపురెడ్డి రామిరెడ్డి, ఫణీంద్ర, సీపీ రెడ్డి, దాసు, టి. శ్రీను, డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

● రాష్ట్రం కోసం తమ జీవితాలను త్యాగాలు చేసిన మహానుభావులు సదా చిరస్మరణీయులని గాంధీ స్మారక నిధి ప్రతినిధి డోగిపర్తి శంకరరావు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సభ గురువారం స్థానిక స్వాతంత్ర్య సమర యోధుల భవనంలో జరిగింది. తొలుత పొట్టి శ్రీరాములు చిత్రపటానికి సర్వోదయ ట్రస్ట్ సభ్యులు కొత్త విజయకుమార్ నూలు దండను వేసి నివాళులు అర్పించారు. సర్వోదయ ట్రస్ట్ కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, నాదెళ్ల సుమతీదేవి, అజామ్, వృద్ధుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మధురానగర్(విజయవాడసెంట్రల్): తెలుగు రాష్ట్రం కోసం ఆత్మబలిదానం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని వైఎస్సార్ ట్రేడ్‌యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ గౌతంరెడ్డి కొనియాడారు. సత్యనారాయణపురం వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు జరిగాయి.

ఆయన.. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గౌతంరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యాదల శ్రీనివాసరావు, 61వ డివిజన్ అధ్యక్షుడు బల్లం కిషోర్, వైఎస్సార్ సీపీ నేతలు కమ్మిలి రత్నకుమార్, సామంతపూడి చిన్న, మహిళా నాయకురాలు లక్కం రాజు సునీత, విశ్వనాథ రవి, సీహెచ్ రమేష్, పి. సూరిబాబు, ఎం.ఆదినారాయణ రెడ్డి, గోవింద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న డెప్యూటీ మేయర్ శ్రీశైలజ, కార్పొరేటర్ విజయలక్ష్మి తదితరులు



నివాళులర్పిస్తున్న జమల పూర్ణమ్మ



స్వాతంత్ర్య సమరయోధుల భవనంలో..

నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు

డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ



రోగులను పరామర్శిస్తున్న డెప్యూటీ మేయర్ శ్రీశైలజ

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ అన్నారు. 58వ డివిజన్ ఇందిరానాయక్‌నగర్‌లో నిర్మించిన ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులను పరామర్శించి, వారి సమస్యలను, అభిప్రాయాలను తెలుసుకున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు ప్రవేశపెట్టారని తెలిపారు.

వీఎంసీ పీఆర్వో పోస్టుకు నోటిఫికేషన్

పటమట(విజయవాడతూర్పు): వీఎంసీలో పబ్లిక్ రిలేషన్ అధికారి(పీఆర్వో) పోస్టుకు వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎంపికైన అభ్యర్థులకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన నెలకు రూ. 40వేల వేతనం అందిస్తామని, వీఎంసీ అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరువ చేసేందుకు విధుల నిర్వహించాల్సి ఉందని తెలిపారు. అభ్యర్థులకు జర్నలిజం డిప్లమో అర్హతతో, లక్ష కంటే ఎక్కువగా సర్క్యులేషన్ కలిగిన దిన పత్రికల్లో (ప్రింట్ మీడియా)లో మూడేళ్లు, టీవీ ఛానల్స్‌లో (ఎలక్ట్రానిక్ మీడియా)లో ఒక ఏడాది అనుభవం ఉండాలని, 25-40 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్ నకళ్లను జతపరిచి బయోడేటాతో వీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఈనెల 27వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

సయ్యద్ కార్పొరేషన్ ఏర్పాటుతో ముస్లింల అభ్యున్నతి

ఎమ్మెల్సీ రుహుల్లా

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): సయ్యద్‌ల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమని, దీంతో ముస్లిం మైనార్టీలు అభ్యున్నతి పొందుతారని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా అన్నారు. సయ్యద్‌ల కార్పొరేషన్ ఏర్పాటు విషయాన్ని తెలుసుకున్న సయ్యద్ సంక్షేమ సంఘం సభ్యులు, మైనార్టీ మత పెద్దలు, గురువులు ఎమ్మెల్సీ రుహుల్లాను కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైఎస్సార్ సేవాదళ్ కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల జోనల్ ఇన్‌చార్జ్ షేక్ అమిత్, ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ షేక్ గౌస్ బాషాలనను సన్మానించారు. సయ్యద్ సంక్షేమ సంఘం నాయకులు సయ్యద్ బాలసైదా, అక్బర్‌అలీ, నందిగామ ప్రభుత్వ ఖాజీ ఖలీల్ అహ్మద్ రిజ్వీ, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



అమిత్, గౌస్‌బాషాలను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రుహుల్లా

అన్ని వర్గాలకూ ప్రాధాన్యం

● జనరంజక బడ్జెట్ ● హర్షం వ్యక్తం చేస్తున్న ఆయా వర్గాలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గురువారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2023-24 బడ్జెట్ జనరంజకంగా ఉందని పలు వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమంతో పాటు, అభివృద్ధికి పెద్దపీట వేశారని అభిప్రాయపడుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంపై గొప్ప విషయమంటున్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధికి, వార్డు, గ్రామ సచివాలయాలకు నిధులు కేటాయించడం స్వాగతించే విషయమంటున్నారు. యువత స్కిల్ డెవలప్‌మెంట్‌కు ఏకంగా రూ. 1.166కోట్లు కేటాయించడం శుభపరిణామం అని పేర్కొంటున్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో వైద్య ఆరోగ్య రంగానికి రూ. 15,882 కోట్లు కేటాయించడం చరిత్రలో ఇదే మొదటి సారి అని వైఎస్సార్ సీపీ వైద్య విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అంబటి నాగరాధాకృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వైద్యరంగానికి పెద్ద పీట



బడ్జెట్‌లో వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి ఏకంగా రూ.15,882 కోట్లు కేటాయించడం మంచి పరిణామం. అందరికీ సూపర్‌స్పెషాలిటీ వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

–డాక్టర్ మెహబూబ్ షేక్, జోనల్ ఇన్‌చార్జి వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. ముఖ్యంగా యువత స్కిల్ డెవలప్‌మెంట్ కోసం రూ.1166 కోట్లు కేటాయించడం హర్షణీయం. యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖకు రూ.1291 కోట్లు కేటాయించడం శుభపరిణామం.

– కొరివి చైతన్య, జిల్లా అధ్యక్షులు, యువజన విభాగం, వైఎస్సార్‌సీపీ, ఎన్టీఆర్‌జిల్లా

కాపుల పక్షపాతి



బడ్జెట్‌లో కాపుల సంక్షేమానికి రూ.4887 కోట్లు కేటాయించడం హర్షణీయం. కాపు మహిళలకు కాపునేస్తం అమలు చేస్తూ బాసటగా నిలుస్తున్నారు. జగనన్న విదేశీ విద్యాదీవెన ద్వారా కాపు యువతకు ఉన్నత విద్యావకాశాలు కల్పిస్తూ కాపుల పక్షపాతిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించుకున్నారు.

–యర్రంశెట్టి అంజిబాబు, రాష్ట్ర అధ్యక్షుడు, ప్రజాకాపునాడు సంక్షేమ సంఘం

ఎస్సీలకు అత్యంత ప్రాధాన్యం



రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమానికి రూ.20,005 కోట్లు కేటాయించడమే అందుకు నిదర్శనం. ప్రభుత్వం అమలు చేస్తున్న డైరెక్ట్ బెనిఫిట్ స్కీమ్స్‌తో అమ్మఒడి, విద్యాదీవెన, చేయూత, అనేక పథకాల ద్వారా ఎస్సీలు లబ్ధి పొందుతున్నారు.

–బుర్రి జగ్జీవన్‌రావు, జనరల్ సెక్రటరీ, ఏపీ ఎస్సీ యునైటెడ్ ఫ్రంట్

బడ్జెట్‌లో పెంపు అభినందనీయం



కాపుల సంక్షేమానికి రూ.4,887 కోట్లు కేటాయించడం అపూర్వం. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న కాపుల సంక్షేమాన్ని గత పాలకులు విస్మరించారు. గత ఏడాది రూ.3,532 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఆ మొత్తాన్ని ఈ ఏడాది పెంపుదల చేయడం అభినందనీయం.

– నరహరిశెట్టి శ్రీహరి, జాతీయ కాపు సమాఖ్య

మైనార్టీలకు అద్వితీయమైన కేటాయింపులు



రాష్ట్రంలోని మైనార్టీలకు ప్రభుత్వం అద్వితీయమైన కేటాయింపులు చేసింది. మైనార్టీలకు సంబంధించి రూ.4,203 కోట్లు కేటాయించడంఅభినందనీయం . గత ఏడాది రూ.3,662 కోట్లు కేటాయించగా నేడు దాన్ని పెంచారు.

– షేక్ ఆసిఫ్, చైర్మన్, ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్

ఫుడ్‌కోర్టు ఏర్పాటుకు పున్నమి ఘాట్ పరిశీలన

పటమట(విజయవాడతూర్పు): నగరపాలక సంస్థ ఆధ్వర్యాన త్వరలో ఏర్పాటు చేయబోయే ఫుడ్‌కోర్టు కోసం 40వ డివిజన్ పరిధిలోని బబ్బూరి గ్రౌండ్స్, పున్నమి ఘాట్‌ను పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. గురువారం సాయంత్రం వీఎంసీ అధికారులతో కలిసి ఈ ప్రాంతాలను పరిశీలించి స్థానికంగా కల్పించాల్సిన అదనపు వసతులు, అభివృద్ధి పనులపై సమీక్షించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యరడ్ల అంజనేయరెడ్డి, సిటీ ప్లానర్ జీవీజీఎస్‌వీ ప్రసాద్, డిప్యూటీ సిటీ ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్ , ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఏఎస్ఎన్ ప్రసాద్, నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం నగదును పక్కదారి పట్టించిన వ్యక్తికి ఏడాది జైలు

విజయవాడ స్పోర్ట్స్: ఏటీఎంలో నగదును పక్కదారి పట్టించి మోసం చేసిన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ విజయవాడ ఒకటో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తి టి.వి.ఎస్.ఎస్.ప్రకాష్ గురువారం తీర్పు చెప్పారు. లోగిక్యాష్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ నగరంలో పలు ఏటీఎంలలో నగదును ఫిల్ చేస్తుంది. ఈ కంపెనీలో పని చేసే పంచకర్ల ఈశ్వరరావు ఏటీఎంలలో నగదు నింపకుండా రూ. 34.86 లక్షలను సొంతానికి వాడుకున్నాడు. 2016 మే 25వ తేదీన వెలుగు చూసిన ఈ ఘటనలపై సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుడిని 2017 మే మూడో తేదీన పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. ఆరుగురు సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడు పంచకర్ల ఈశ్వరరావుకు జైలు శిక్షతో పాటు రూ. 2,500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ఆస్తి పన్నుపై వడ్డీ మాఫీ

పటమట(విజయవాడతూర్పు): నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్నులపై పై వడ్డీ మాఫీ చేస్తూ గురువారం మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీలక్ష్మి జీఓ ఎంఎస్ 34 విడుదల చేశారు. పన్నుపై వడ్డీమాఫీ అవకాశం ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే ఉందని, వీఎంసీ పరిధిలోని బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

రేపు 'సిద్ధార్థ' ఉపకార వేతనాల పంపిణీ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): సిద్ధార్థ ఆడిటోరియంలో ఈ నెల 18వ తేదీ తమ ఫౌండేషన్ 24వ వార్షిక ఉపకార వేతనాల వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సిద్ధార్థ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సి.నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్ పి.విజయప్రకాష్ ఉపకార వేతనాలు అందజేస్తారని పేర్కొన్నారు.

సచివాలయ సేవలు వినియోగించుకోండి

మధురానగర్(విజయవాడసెంట్రల్): వార్డు సచివాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలని 30వ డివిజన్ కార్పొరేటర్ బీహెచ్ఎస్‌వీ జానారెడ్డి సూచించారు. డివిజన్‌లో గురువారం వైఎస్సార్ సీపీ గృహసారథులు, కన్వీనర్‌లతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బుడమేరు మధ్యకట్టలో ఇళ్ల కొనుగోలు చేసుకున్నవారి పేరిట విద్యుత్ మీటర్లు మార్పించాలని వారు కోరారు. దీనిపై ఆయన ఏఈ శివారెడ్డిని సంప్రదించగా విద్యుత్ మీటర్‌ల పేరు మార్చుకోవాలనుకునేవారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని తెలిపారు.

జనరంజక పాలన ఓర్వలేని టీడీపీ

దేవినేని అవినాష్

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): సీఎం జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న జనరంజక పాలనను చూసి టీడీపీ నేతలు ఓర్వ లేక ఇదేం ఖర్మ అంటూ రోడ్డున పడి అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. గురువారం 8వ డివిజన్ గాయత్రీనగర్‌లో వైఎస్ఆర్ చారిటీస్ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. అవినాష్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని దోచుకుని, సంక్షేమాన్ని మరిచాడన్నారు. చంద్రబాబు అరాచక పాలనకు విసుగుచెందిన ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డికి అధికారం అప్పగించారని చెప్పారు. వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి కులమతాలు, పార్టీలు చూడకుండా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని చెప్పారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్ అంబడిపూడి నిర్మలకుమారి, నేతలు వై.జయ, గల్లా రవి, భీమిశెట్టి బాబు, ధనశేఖర్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న దేవినేని అవినాష్, బొప్పన భవకుమార్ తదితరులు

సగరల అభివృద్ధికి సీఎం జగన్ కృషి

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): సగరల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఏపీ సగర సంఘం గౌరవ అధ్యక్షుడు తాడిశెట్టి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సత్యనారాయణపురంలోని గాయత్రి ఫంక్షన్ హాల్లో గురువారం ఏపీ సగర సంఘం ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. తొలుత వారు కనకదుర్గ దేవాలయానికి సగర జాతికి చెందిన కర్నాటి రాంబాబు నియమించినందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సగర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి అన్ని రంగాల్లో ప్రాధాన్యమివ్వడం హర్షణీయమని కొనియాడారు. ఈ నెల 19న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సగర సంఘం ఆధ్వర్యంలో కర్నాటి రాంబాబుకు ఆత్మీయ సత్కారం చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీనివాసరావు, నక్కా గోపాలరావు, గుర్రం రాంబాబు, గుర్రం ఏడు కొండలు, కలవకొల్లు శ్రీనివాసరావు, నక్కా ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో సగర సంఘం నేతలు

నేటి నుంచి లేపాక్షి గాంధీ శిల్పబజార్

హస్తకళ అభివృద్ధి సంస్థ ఎండీ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వినియోదారులకు కనువిందు చేసే లేపాక్షి హస్తకళతో ఈనెల 17వ తేదీ నుంచి నగరంలో లేపాక్షి గాంధీ శిల్పబజార్ నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ ఎం. బాలసుబ్రహ్మణ్యంరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి అధునాతన డిజైన్లతో తయారుచేసిన హస్త కళారూపాలను 100 స్టాళ్ల ద్వారా ప్రదర్శించనున్నట్లు తెలిపారు. విజయవాడ పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులో సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో ఈనెల 17నుంచి 26వ తేదీ వరకు 10 రోజులపాటు నిర్వహించనున్న గాంధీ శిల్పబజార్ జరుగుతుందని పేర్కొన్నారు.